## బషీర్బాగ్ విద్యుత్ అమరవీరుల స్పూర్తితో మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలి

### -- సీపీఎం నాయకుల పిలుపు

తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్/జఫర్గఢ్ ఆగస్టు 28

నాటి విద్యుత్ పోరాట అమరవీరుల త్యాగ ఫలితంగానే నేడు రైతాంగానికి ఉచిత విద్యుత్ అందుతోందని, వారి స్పూర్తితో మరో విద్యుత్ ఉద్యమానికి ప్రజలు సిద్ధం కావాలని



సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు. విద్యుత్ పోరాట అమరవీరుల 26వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్టేషన్ ఘనపూర్, జఫర్గఢ్ మండలాల్లో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. స్టేషన్ ఘనపూర్ మండల సీపీఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి మండల కార్యదర్శి మునిగెల రమేష్ అధ్యక్షత వహించగా, జఫర్గఢ్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి మండల కార్యదర్శి గుండెబోయిన రాజు అధ్యక్షత వహించారు. జఫర్గఢ్‌లో జరిగిన కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యురాలు ఎండీ షబానా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తమ్మడపల్లి గ్రామంలోనూ విద్యుత్ పోరాట అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ.. 2000 సంవత్సరంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు విధానాలకు అనుగుణంగా విద్యుత్ రంగాన్ని సంస్కరించే పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపిందని విమర్శించారు. విద్యుత్ ప్రైవేటీకరణను అడ్డుకోవాలని, పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తొమ్మిది వామపక్ష, మిత్రపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయని గుర్తుచేశారు. 2000 ఆగస్టు 28న నిర్వహించిన 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి రైతులు, ప్రజలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారని తెలిపారు. బషీర్బాగ్ నుంచి శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో అప్పటి ప్రభుత్వం పోలీసు బలగాలతో ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. బాష్పవాయువు, టియర్ గ్యాస్, లాఠీచార్జి, ముళ్లకంచెలు, గుర్రాలతో తొక్కించడం వంటి చర్యలకు పాల్పడిన అనంతరం కాల్పులు జరిపిందని తెలిపారు. ఈ కాల్పుల్లో కమ్యూనిస్టు యువ నాయకులు రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి అమరులయ్యారని, పలువురు నాయకులు, కార్యకర్తలు గాయపడ్డారని పేర్కొన్నారు. నాటి విద్యుత్ పోరాట అమరవీరుల త్యాగాల ఫలితంగానే రైతాంగానికి ఉచిత విద్యుత్ వంటి ప్రయోజనాలు లభించాయని నాయకులు అన్నారు. విద్యుత్ ఉద్యమం ప్రజల్లో తీవ్ర ప్రభావాన్ని చూపిందని, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడిన అప్పటి ప్రభుత్వానికి అనంతరం జరిగిన ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ




ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ విద్యుత్ సవరణ చట్టాన్ని అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందని సీపీఎం నాయకులు విమర్శించారు. ఈ చట్టం అమల్లోకి వస్తే ఉచిత విద్యుత్‌పై ప్రభావం పడటంతో పాటు వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేసే ప్రమాదం ఉందని అన్నారు. విద్యుత్ రంగ ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు, రైతాంగం, కార్మికులు, కూలీలు, సామాన్య ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు మరో విద్యుత్ ఉద్యమానికి ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువరాదని, వారి ఆశయాల సాధన కోసం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని సీపీఎం నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో సీపీఎం నాయకులు కాట సుధాకర్, నక్క యాకయ్య, ముక్కెర గంగరాజు, రాపర్తి రజిత, వేల్పుల రవి, ఎస్కే ఇక్బాల్, చిరంజీవి, వీరాజు, శంషాద్దీన్, నాగరాజు, రఘుపతి, మల్లేష్, ఎండీ వసీం, మహేష్, లక్ష్మి, వెంకటమ్మ, రవి, నవీన్, కుమారస్వామి, కొమురయ్య, నరేష్, ప్రభాకర్, రాజు, గౌరయ్య, రామళ్ళు, రమేష్, చిలుముల్ల భాస్కర్, రైతు సంఘం మండల కార్యదర్శి లింగనబోయిన కుమార్, కె. రాము తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగలో అన్నాచెల్లెళ్ల ఆత్మీయత

తెలుగు గళం న్యూస్ న్యూస్, జనగామ ఆగస్టు 28





రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నాచెల్లెళ్ల మధ్య ఆత్మీయత, అనురాగం వెల్లివిరిసింది. రాఖీ కట్టించుకునేందుకు చెల్లెళ్లు, అక్కల వద్దకు అన్నదమ్ములు వెళ్లి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొలిపాక ఈశ్వర్ ప్రసాద్ తన అక్క వర్షిణి ప్రస్తుతం నీట్ కోచింగ్ కోసం హైదరాబాద్‌లోని కూకట్ పల్లిలో శిక్షణ పొందుతున్న నేపథ్యంలో, రాఖీ పండుగకు ఆమె ఇంటికి రాలేకపోవడంతో స్వయంగా హైదరాబాద్ వెళ్ళి అక్క చేత రాఖీ కట్టించుకున్నారు. అక్కాచెల్లెళ్ల బంధం దూరాన్ని కూడా లెక్కచేయదని ఈ సంఘటన చాటిచెప్పింది. అదేవిధంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు కొలిపాక సతీష్--సునీత దంపతులు తమ ఇంటి ఆడపడుచు శైలజకు పసుపు, కుంకుమ, గాజులు, చీర అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయతను పెంపొందించే రాఖీ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన బలరాం కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ



తెలుగు గళం న్యూస్ జఫర్‌గడ్, ఆగస్టు 28

మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జఫర్‌గడ్ మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన ముట్టుక బలరాం కుటుంబాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా బలరాం పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇల్లందుల బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు మంచాల అనిల్, సారంగపాణి, మండల నాయకులు నల్లబోయిన రాజు, కన్నా సోమశేఖర్, నీలం రాజయ్య, అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజుకు రాఖీలు కట్టిన మహిళా నేతలు

తెలుగు గళం న్యూస్ హన్మకొండ/ఆగస్టు 28



హన్మకొండ సుబేదారిలోని వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రాఖీ పౌర్ణమి సంబరాలు జరిగాయి. వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజుకు పలువురు మహిళా నాయకులు రాఖీలు కట్టారు. నియోజకవర్గం నుండి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో పార్టీ కార్యాలయంలో సందడి నెలకొంది.

రాఖీ పౌర్ణమి సందర్భంగా తరలివచ్చిన పార్టీ మహిళా నేతలు ఎమ్మెల్యే కె ఆర్.నాగరాజుకు రాఖీలు కట్టి స్వీట్లు కూడా తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తనకు ఆప్యాయంగా రాఖీలు కట్టిన మహిళలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. వారికి బహుమతిగా చీరలను అందజేశారు. వారితో కాసేపు ఆత్మీయంగా మాట్లాడి, కుటుంబ సభ్యుల క్షేమ సమాచారాన్ని కూడా అడిగితెలుసుకున్నారు. నియోజకవర్గంలోని ప్రతి అక్కాచెల్లెమ్మ ఆనందంగా, సురక్షితంగా ఉండాలని, వారి కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఎమ్మెల్యే KR నాగరాజు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## మసీద్-ఏ-ఫలాహ్ వక్ఫ్ బోర్డులో నమోదు కావడంలో ప్రత్యేక కృషి

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయూబ్ ను ఘనంగా సన్మానించిన మత పెద్దలు, మసీద్ కమిటీ సభ్యులు

తెలుగు గళం న్యూస్ వరంగల్/ఆగస్టు 28



వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని లేబర్ కాలనీ మసీద్-ఏ-ఫలాహ్ వక్ఫ్ బోర్డులో నమోదు కావడంలో ప్రత్యేక కృషి చేసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ను మత పెద్దలు,ముస్లిం సోదరులు, కమిటీ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మసీద్-ఏ-ఫలాహ్ వక్ఫ్ బోర్డులో నమోదు కావడానికి అవసరమైన ప్రక్రియలో ప్రత్యేక చొరవ తీసుకుని, తనవంతు సహకారం అందించినందుకు మత పెద్దలు, ముస్లిం సోదరులు మహమ్మద్ అయూబ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మసీదు అభివృద్ధి, ముస్లిం సమాజ సంక్షేమానికి భవిష్యత్తులోనూ సహకారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి స్కూల్లో ఘనంగా రక్షాబంధన్ సంబరాలు





తెలుగుగళం న్యూస్,పామిడి.

పామిడి పట్టణంలో గల కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కారస్పాండెంట్ ఆర్. అనురాధ రెడ్డి మాట్లాడుతూ రక్షా బంధన్ (రాఖీ పౌర్ణమి) అనేది అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల మధ్య ఉండే పవిత్రమైన బంధానికి,నిరంతర ప్రేమకు ప్రతీకగా జరుపుకునే గొప్ప భారతీయ పండుగని, శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున ఈ పండుగను దేశవ్యాప్తంగా ఎంతో వైభవంగా జరుపుకుంటారని, 'రక్షా' అంటే రక్షణ, 'బంధన్' అంటే కట్టడం. అన్నకు రాఖీ కట్టడం ద్వారా, అతను తనను జీవితాంతం అన్ని కష్టాల నుండి రక్షిస్తాడనే నమ్మకం సోదరిలో కలుగుతుంది. సోదరుడు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని సోదరి మనస్ఫూర్తిగా కోరుకునే పవిత్రమైన రోజు ఇదని ఈ పండుగ యొక్క ముఖ్య విశేషాలను పిల్లలకు వివరించారు. అనంతరం చిన్నారులు రాఖీలు కడుతూ మిఠాయిలు తినిపించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆర్.అనురాధ రెడ్డి మరియు ఇన్చార్జ్ శశికళ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పిఎసిఎస్ చైర్మన్ యం. మనోజ్ గౌడ్



తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట/ఆగస్టు 28

వరంగల్ జిల్లా:వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన చెంగాల యాదగిరి జీవన ఉపాధి కోసం హైదరాబాద్ లో పని చేస్తుండగా బుధవారం రోజు అపార్ట్మెంట్ నుండి ప్రమాదవశాత్తు కింద పడి మరణించారు.వారి నివాస గ్రామమైన నల్లబెల్లిలో పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పిఎసిఎస్ చైర్మన్ యం. మనోజ్ గౌడ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగల్లులో మాసాని మరియకు నివాళులు అర్పించిన మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య




తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ఆగస్టు 28

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామానికి చెందిన క్లాస్మెట్ మాసాని యాకూబ్ సతీమణి మాసాని మరియ అకస్మాత్తుగా మృతి చెందారు.వారి చిత్రపటానికి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మాసాని మరియ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించి తమ ప్రగాఢ సానుభూతి,సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్

తెలుగు గళం న్యూస్ వరంగల్/ఆగస్టు 28




అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పౌర్ణమి సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్య శారదను డీసీసీ అధ్యక్షుడు అయూబ్ మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్ అందజేసి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సత్య శారద జిల్లా అధ్యక్షుడు అయూబ్ కు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయూబ్ మాట్లాడుతూ,అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆత్మీయత, అనురాగానికి రాఖీ పౌర్ణమి ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి సోదరుడు తన సోదరీమణులకు అండగా నిలవాలని అన్నారు. సమాజంలో మహిళలకు గౌరవం,భద్రత,సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఆకాంక్షించారు. సోదరీమణులతో రక్షాబంధనం కట్టించుకున్న సోదరులందరూ తమ తమ రంగాల్లో విజయాలు సాధించి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా మహమ్మద్ అయూబ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీపాద సతీష్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగ చిన్నారులతో రాఖీ వేడుకలు జరుపుకున్న ఎంపీ కడియం కావ్య ఎమ్మెల్యే కడియం శ్రీహరి

తెలుగు గళం న్యూస్ హన్మకొండ, ఆగస్టు 28

రాఖీ పౌర్ణమి సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి మానసిక దివ్యాంగ చిన్నారులతో రాఖీ పండుగ వేడుకలు ఆత్మీయంగా జరుపుకున్నారు. హన్మకొండ కనకదుర్గ కాలనీలోని కడియం శ్రీహరి నివాసంలో మల్లికాంబ మనోవికాస కేంద్రం చిన్నారుల సమక్షంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులకు మిఠాయిలు తినిపించిన ఎంపీ, ఎమ్మెల్యేలు వారితో ఆప్యాయంగా ముచ్చటించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల స్వచ్ఛమైన ప్రేమాభిమానాలకు వారు భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా కడియం కావ్య, కడియం





శ్రీహరి మాట్లాడుతూ.. పండుగలను ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులతో కలిసి జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని, సంతృప్తిని కలిగిస్తుందని అన్నారు. దివ్యాంగ చిన్నారులకు ప్రేమ, ప్రోత్సాహం, ఆదరణ అందించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించవచ్చని తెలిపారు. చిన్నారుల సంక్షేమం కోసం సేవలందిస్తున్న మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకులు, ఉపాధ్యాయులను అభినందించారు. దివ్యాంగ చిన్నారుల సంక్షేమానికి, మల్లికాంబ మనోవికాస కేంద్రం అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కేంద్రం నిర్వాహకులు, ప్రతినిధులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

